అడల్ట్స్‌ఓన్లీకథ

# తగిన వైద్యం

చెంద్రి, నిశిలా నల్లటి నలుపు!

కానీ తీర్చిదిద్దినట్టుండే కనుబొమలు.. చక్కటి విశాలమైన కళ్ళు, సన్నటి ముక్కు, చిన్న నోరు.. నవ్వితే తళుక్కున మెరిసే తీరైన పలువరుస.. సెలయేరులా వంకీలు తిరిగిన జుట్టూ.. నలుపైనా ఎంత అందగత్తో అనిపించేలా చేస్తాయి.

చెంద్రికి తల్లీ, తండ్రి లేరు! ఆ ఇంట్లో ఉండేది ఆమె, ఆమె అన్న భీముడు మాత్రమే. భీముడు దూది మిల్లులో వర్కరు. అంతేకాక పెద్ద వస్తాదు. పేరుకు తగ్గట్టే ఆజానుబాహుడు. రోజూ కసరత్తు కూడా చేస్తాడు. చెక్కాలొంచే అతని కండలు పొడుచుకొచ్చినట్టుంటాయి.

ఆ పేటలో చాలామంది కుర్రాళ్ళ కళ్ళు చెంద్రి మీదే. పొంకబింకాలతో నల్లనేరేడులా నోరూరించే చెంద్రికి కంచెలా ఆమె అన్న కాపలా లేకపోతే ఆమెనో చూపు చూసేవాళ్ళే!

పాపారావు లారీ డ్రైవరు. యసు నలభైయేళ్ళు! హైస్కూలులో చదువుతున్న పిల్లలున్నారు. నెల రోజుల క్రితమే చెంద్రి ఇంటిపక్కవాటలో అద్దెకు చేరాడు.

పద్దెనిమిదేళ్ళ చెంద్రిని చూడగానే నలభైయేళ్ళ పాపారావు మనసు పారేసుకున్నాడు. కావడిబద్దలాంటి ఆ సన్నటి నడుము ఘనమైన ఆ కుంభాలనెలా మోస్తోందనేది తల కొట్టుకున్నా అతనికి అర్థం కావటం లేదు. ఆమె పొట్ట మధ్యలో ఉన్నది బొడ్డా లేక నల్లద్రాక్షా అనేది అతని మరో అనుమానం!

చెంద్రితో మాటకలపాలని, మచ్చిక చేసుకోవాలని అతనెంత ఉబలాటపడినప్పటికి ఆమె ఆ అవకాశమే ఇవ్వట్లేదు.

డైరెక్టుగా పలకరించినా ముక్తసరి సమాధానాలే!

చెంద్రిని ముగ్గులోకి దించాలని పాపారావు నెలరోజులుగా చెయ్యని ప్రయత్నం లేదు. ప్రతిసారి అతనికి చుక్కెదురయింది.

తెగించి ప్రొసీడవుదామంటే గులాబి ప్రక్కన ముల్లులా ఆమె అన్నొకడు. చెంద్రిని చూసిన కళ్ళతో భార్య మంగని చూస్తుంటే పాపారావుకి ముసలి ఒంటె గుర్తొస్తోంది. పిల్లలేమో యమకింకరుల్లా తోస్తున్నారు.

పదిహేనేళ్ళు కాపురం చేసి ఇద్దరు పిల్లల్ని కన్న పాపారావు పెళ్ళెందుకు చేసుకున్నానా? అని పశ్చాతాప్పడసాగేడు.

వారానికి ఐదు రోజులు డ్యూటీ మీదే ఉండే పాపారావు రెండు రోజులు మాత్రమే ఇంట్లో ఉంటాడు. ఆ రెండ్రోజులు పెరట్లో వేప చెట్టు కింద మంచం వేసుకుని... అటు, ఇటు తిరిగే చెంద్రిని చూపులతోనే జుర్రేస్తుంటాడు.

చెంద్రి కన్నెత్తి పొరపాటున కూడా పాపారావు ముఖం చూడదు. అతని వంకర నవ్వు... వెకిలి చేష్టలు అర్థం అయినా ఏమాత్రం పట్టించుకోదు.

ఆ ఇంటికి బాత్‌రూం లేదు. తాటి ఆకులతో చుట్టూ దడికట్టి దానినే బాత్‌రూంగా ఉపయోగిస్తున్నారు.

చెంద్రి బక్కెట్టుతో నీళ్ళు, భుజం మీద బట్టలతో ఆ తడికెల బాత్‌రూంలోకెళ్ళగానే పాపారావు పెనం మీద ఆవగింజలా గిజగిజలాడిపోతాడు. కాసేపు కళ్ళు చిట్లించి, కాసేపు విప్పార్చుకుని ఆ బాత్‌రూంవైపు చూస్తాడు. తను కోరుకున్న దృశ్యాలేవి కన్పించక కళ్ళు మూసుకుని ఊహల్లో జారిపోతుంటాడు. అవి కూడా సంతృప్తిగా ఉండకపోవటంతో ఏదో తెలియని ఇబ్బందితో రగిలిపోతుంటాడు.

వన్నెల విసనకర్రలా వట్రంగా ఉన్న చెంద్రి పొందుకోసం అతని తనువూ మనసూ సెగలూ, పొగలూ కక్కుతూ తెగ ఆరాటపడిపోతున్నాయి.

★ ★ ★





పెన్మెత్స శ్రీకాంత్ రాజు

తడికెల బాత్‌రూం నుండి నీళ్ళ చప్పుడు. పాపారావు నరాలన్నీ జివ్వుమన్నాయి. పిల్లిలా నడుస్తూ బాత్‌రూంలోకి ప్రవేశించాడు. ఉలిక్కిపడిన చెంద్రి గబుక్కున నిలబడి తన చేతులతో అందాల్ని దాచుకోవటానికి విఫలయత్నం చేస్తోంది. మెత్తగా నవ్వేడు పాపారావు. మెల్లిగా ఆమెను చేరి తన బాహువుల మధ్యకు తీసుకున్నాడు.

ఏడు మల్లెల ఎత్తున్న ఆమెని పూలచెండులా సునాయాసంగా భుజం మీద వేసుకుని ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమె పెనుగులాడుతోంది. కానీ అరవటం లేదు! మంచంమీద కూర్చోపెట్టి వెన్ను నిమిరి ధైర్యం చెప్పాడు.

తియ్యటి మాటలు... కవ్వించే చేతలతో ఆమెను తన దారిలోకి తెచ్చుకున్నాడు.

ఆమె తనకు అనుకూలంగా సహకరిస్తున్న సమయంలో లారీ నడుపుతూ పగటికల కంటున్న పాపారావు ఉలిక్కిపడ్డాడు.

ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ సమయస్ఫూర్తితో ప్రక్కకు తప్పుకోబట్టి సరిపోయింది కాని లేకపోతే పెద్ద ప్రమాదమే జరిగేది!

పాపారావు గుండె కాసేపు దడదడా కొట్టుకుంది.

'ఈ చెంద్రేంటి ఇంత పిచ్చెక్కిస్తోంది?' అనుకున్నాడు.

'కనీసం కలలో కూడా ఆమెతో అనుభవం పొందలేక పోయాను' దిగులుపడ్డాడు.

'మగాడు వదలకుండా ప్రయత్నిస్తే పడని ఆడదుండదు' తోటి డ్రైవర్లు అనుకునే మాటలు గుర్తొచ్చాయి.

'ఎలా అయినా చెంద్రిని సాధించాలి' లారీని ముందుకు దూకించాడు పాపారావు కొత్త ఉత్సాహంతో.

★ ★ ★

డ్యూటీ దిగి ఇంటికి వచ్చాడు పాపారావు.

గత కొన్ని రోజులుగా బాగా అలసిపోయాడేమో ఒళ్ళు తెలియకుండా నిద్రపోయాడు.

మర్నాడు ఉదయం బారెడు ప్రొద్దెక్కి లేచాడు.

''వళ్ళంతా తీపులుగా ఉంది. కొబ్బరినూనె మర్దనా చెయ్యి'' మంగకు హుకుం జారీ చేసాడు.

కొబ్బరినూనెలో కర్పూరం వేసి ఒళ్ళంతా మర్దనా చేసింది. తర్వాత బాగా కాగిన నీళ్ళతో తలంటు పోసింది.

''ఈ రోజు ప్రక్క వూళ్ళో నూకాలమ్మ తిరునాళ్ళు. అందరూ వెళ్తున్నారు. మనమూ వెళ్దాం'' అడిగింది మంగ.

''నాకు చాలా నీరసంగా ఉంది. నువ్వు పిల్లల్ని తీసుకుని వెళ్ళు. డబ్బులు పర్స్‌లో ఉన్నాయి తీసుకో'' చెప్పాడు పాపారావు.

పిల్లల్ని తీసుకుని తిరునాళ్ళకు వెళ్ళింది మంగ.

నులకమంచం వేపచెట్టుక్రింద వేసుకుని పడుకున్నాడు పాపారావు. బట్టలు 'ఉతుక్కుంటోంది చెంద్రి. పాపారావు చూపులు ఆమె చుట్టూనే తిరుగుతున్నాయి. అతని చేతుల్లో దిండు నలిగిపోసాగింది. బట్టలన్నీ ఉతికి, జాడించి, ఆరవేసాక ఇంట్లోకి వెళ్ళిపోయింది చెంద్రి.

ఓ అరగంట తర్వాత బట్టలు, తువ్వాలు తీసుకొచ్చి బాత్‌రూం దడిమీద వేసి మళ్ళీ ఇంట్లోకెళ్ళింది.

ఇంతలో... పాపారావు వాళ్ళింట్లో పిల్లి పాలగిన్నె పడేసింది. ఆ చప్పుడుకు లేచి వంటింట్లోకెళ్ళి 'వెధవ పిల్లి పాలన్నీ నేలపాల్జేసింది' విసుక్కుంటా వంటగది తలుపేసి మళ్ళీ నులకమంచంపై వాలేడు.

తడికెల బాత్‌రూంలోంచి నీళ్ళ చప్పుడు వినబడుతోంది. తియ్యటి బాధతో పాపారావు నరాలన్నీ తోడుకుపోతున్నాయి.

ఇంటికి దూరంగా ఉండాల్సిన డ్రైవరు ఉద్యోగం కావడంతో పాపారావుకి చిలకొట్టుళ్ళు అలవాటే! చాలామంది మగాళ్ళల్లానే తాను కామకళాకోవిదుడనని అతనికి పెద్ద నమ్మకం.

నీళ్ళ చప్పుడు ఉధృతమైయింది పాపారావులోని కోరికూడా! ఇక మంచం మీద ఉండలేక లేచి నిలబడ్డాడు. ఒక్కసారి ఒళ్ళు విరుచుకున్నాడు. జారిపోతున్న లుంగీని బిగించి కట్టాడు. అడుగులో అడుగేస్తూ బాత్‌రూం వైపు నడిచేడు.

నీళ్ళ చప్పుడు ఆగిపోయి ఒళ్ళు రుద్దుకుంటున్న చప్పుడు విన్పిస్తోంది. 'ఇన్నాళ్ళు తడికెలు మాత్రమే చూసి తరించిన ఆమె అందాల్ని ఇప్పుడు తను చూడబోతున్నాడు' అతని అరచేతుల్లో చిరు చెమటలు. నిట్టూర్పుల్లో సెగలు..

ఎక్కడన్నా ఖాళీ కన్పిస్తుందేమోనని అతని కళ్ళు ఆత్రంగా వెతుకుతున్నాయి. అతని ఆశ ఫలించి చిన్న కన్నం కన్పించింది. దానికి కుడికన్నుని ఆన్చాడు. ఏమీ కన్పించక ఇంకొంచెం ముందుకు ముఖాన్ని జరిపాడు. అప్పటివరకు నాచుపట్టిన ఇటుకమీదున్న అతని కాలు జర్రున ముందుకు జారింది. బ్యాలెన్స్‌కోసం దడిమీద వాలిన పాపారావు దడితో సహా ముందుకు పడిపోయాడు.

స్నానం చేస్తున్న చెంద్రిని చూడాలన్న ఆత్రంతో ముఖాన్ని పైకి లేపాడు.

అతని కళ్లముందు పట్టీలు పెట్టుకున్న నాజూకు కాళ్ళకు బదులు నల్లటి రోమాలు నిండిన బలమైన కాళ్ళు!

గబుక్కున తలపైకెత్తాడు పాపారావు.

కోరమీసాలతో... ఉక్కు కండలతో... ఎర్రటి కళ్ళతో భీముడు!

''చెంద్రనుకుని...'' కంగారులో నోరుజారాడు పాపారావు.

ఆరు అడుగుల ఎత్తున్న భీముని శరీరం కోపంతో కంపించిపోయింది.

పాపారావు వెకిలి వేషాల గురించి అప్పటికే భీముడితో చెప్పింది చెంద్రి. సమయం కోసం ఎదురుచూస్తున్న భీముడికి మంచి అవకాశం దొరికింది.

''దొంగనాయాల! నా చెల్లి తానమాడుతుంటే చూడాలనుకుంటావుబే!'' ఉగ్ర నరసింహుడయ్యేడు భీముడు.

పిడికిలి బిగించి ముఖం మీద గుద్దేడు!

పొట్టలో నాలుగు పంచ్‌లు ఇచ్చాడు. చెంపలు రెండు ఎడాపెడా వాయించాడు. ''నడివయసు వెధవ్వి నీకు కన్నెపిల్ల కావాల్సి వచ్చిందిరా?'' అని పాపారావు రెండు కాళ్లమధ్య ఓ మెరుపు దెబ్బ వేసాడు భీముడు.

'కెవ్వు'మన్నాడు పాపారావు.

పాపారావుని ఉండలా చుట్టి బంతిని విసిరినట్టు విసిరేసాడు భీముడు. వచ్చి తన నులకమంచంపై పడ్డాడు పాపారావు.

'వెధవ పిల్లి... దాన్ని కొట్టడానికి ఇంట్లోకెళ్ళినపుడు ఆ భీముడు బాత్‌రూంలోకెళ్ళినట్టున్నాడు' మూలుగుతూ అనుకున్నాడు పాపారావు.

అతని జబ్బుకు తగిన వైద్యం జరగటంతో రోగం కుదిరి మరెప్పుడూ చెంద్రివంక చూడలేదు పాపారావు.

☆

